ముంపు సమస్య తీర్చాలి

మార్కాపురం: వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో నివసిస్తున్న తమ సమస్యలను తీర్చాలని నిర్వాసితులు సోమవారం మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ సేథు మాధవన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ముంపు ప్రాంతాల నిర్వాసితులకు ప్యాకేజీని విడుదల చేయాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సర్వే టైంలో మిస్సైన కుటుంబాలను అర్హుల జాబితాలో చేర్చాలని, భూములు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీలకు మళ్లీ భూములివ్వాలని కోరారు. అన్నీ గ్రామాల్లో దేవుని మాన్యం, చుక్కల భూముల ఇళ్లకు, పొలాలకు నష్ట



సబ్‌కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న నిర్వాసితులు

పరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రకు ఉత్తమ సేవా అవార్డు



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న షానుమజ్

పొదిలి: స్థానిక ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో ఆరోగ్యమిత్రగా పనిచేస్తున్న షేక్ షానుమజ్ ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికయ్యారు. ఒంగోలులో కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా సోమవారం అవార్డు, ప్రశంస పత్రం అందుకున్నారు. భవిష్యత్‌లో మరింత ఉత్తమంగా సేవలు అందించి మంచి పేరు పొందాలని పలువురు ఆకాంక్షించారు.

ఓటర్ల జాబితాలో లోపాలు సరిచూసుకోవాలి

పొదిలి రూరల్: ఓటర్ల జాబితాలో లోపాలను బూత్ లెవెల్ ఏజెంట్లు, వైఎస్సార్ సీపీ శ్రేణులు సరిచూసుకోవాలని జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్‌ బేగం సూచించారు. సోమవారం పొదిలి–దర్శి రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బీఎల్వోలతో ఇంటింటికీ కలిసి వెళ్లాలన్నారు. అక్కడ క్లెయిమ్‌లు, అభ్యంతరాలు గమనించాలన్నారు. అలాగే జనవరి 2023 నాటికి 18 ఏళ్ల నిండిన పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరు



బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ ఇస్తున్న నాయకులు

లను కొత్త ఓటర్లుగా చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా దొంగ ఓట్లను చేర్చినట్లు గుర్తిస్తే అధికారుల దృష్టి తీసుకెళ్లి వెంటనే తొలగించేందుకు దరఖాస్తు ఇవ్వాలని చెప్పారు.

మార్కాపురం డివిజన్‌లో 30 పోలీస్ యాక్ట్ అమలు

మార్కాపురం: మార్కాపురం డివిజన్‌లో ఈ నెల ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి సోమవారం తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



డీఎస్పీ వీరరాఘవరెడ్డి

సంక్షిప్తంగా

పంటల యాజమాన్యంపై రైతులకు అవగాహన

మార్కాపురం రూరల్: మండలంలోని గజ్జలకొండ, కొండేపల్లి గ్రామ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతులకు పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కాపురం ఇన్‌చార్జి ఏడీఏ బాలాజీనాయక్ మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో సాగు చేసే పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించి పెట్టుబడి భారాన్ని తగ్గించుకోవాలని చెప్పారు. అధిక దిగుబడి సాధించే దిశగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం అధికారులు శైలజ, శేషమ్మ, హెచ్ఓ రమేష్‌బాబు, ఏపీఎం రమేష్, వీఏఏలు నవీన్‌కుమార్, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

డీటీ భారతిబాయ్ బదిలీ

రాచర్ల: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న భారతిబాయ్ గిద్దలూరు ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో అర్ధవీడు మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పని చేస్తున్న ఎల్‌వీ వెంకటేశ్వర్లును ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించారు.

పాముకాటు బాధితుడికి ఆర్థిక సాయం

తర్లుపాడు: మండలంలోని బుడ్డపల్లికి చెందిన ఉప్పు రాజేష్ పాముకాటుకు గురై గత వారంరోజులుగా నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న సర్పంచ్ పెద్ద మస్తాన్ గ్రామస్తులతో కలిసి రూ.70 వేల ఆర్థిక సహాయాన్ని అతని తల్లికి అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడం సామాజిక బాధ్యతగా భావించి సహాయం అందించామని సర్పంచ్ పేర్కొన్నారు.

వంగపాడులో పీర్ల నిమజ్జనం

బేస్తవారిపేట: మండలంలోని వంగపాడులో సోమవారం పెద్ద సరిగెత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన పీర్లను డప్పు, వాయిద్యాలు, మేళతాళాలతో గ్రామోత్సవం చేశారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పీర్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం చివరకు ఊరేగింపుగా తరలివెళ్లి నిమజ్జనం జరిపించారు.



వంగపాడులో పీర్లతో గ్రామోత్సవం

'గోమాత' సినిమా షూటింగ్ ప్రారంభం

పొదిలి: స్థానిక శ్రావణి ఎస్టేట్‌లోని పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం 'గోమాత' సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఫ్రెండ్లీ మూవీస్ పతాకంపై నిర్మిస్తున్న ఈ సినిమాకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శ్రావణి వెంకటేశ్వర్లు, వరికుంట్ల అనిల్ క్లాప్ కొట్టారు. పొదిలి టాకీస్ నిర్మాత రోటీ యస్దాని షూటింగ్‌ను ప్రారంభించారు. దర్శకుడు ఎస్.బాబు మాట్లాడుతూ.. గోమాత ప్రాధ్యాన్యత, దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఇతివృత్తంగా సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చెప్పారు. సినిమా షూటింగ్ మొత్తం పొదిలి పరిసర ప్రాంతాల్లో సాగుతుందన్నారు. ఆర్టిస్టులుగా స్థానికులు వినోద్‌రాజు, వరికుంట్ల జయరామిరెడ్డి, సత్యనారాయణ, షరీఫ్, శివాజీ, బన్ని, అభినయ, అనుదీప్ నటిస్తున్నట్లు బాబు చెప్పారు. కార్యక్రమంలో నిర్మమహేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, వెలిశెట్టి నారాయణ, సామి రాజా, బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

దొనకొండ (కురిచేడు): కురిచేడు మండలంలో 3 సంవత్సరాల క్రితం శానిటైజర్ తాగి 16 మంది మృతి చెందారు. మానవతా దృక్పథంతో పడమర వీరాయపాలెం శ్రీ కరుణా వృద్ధాశ్రమ డైరెక్టర్ ప్రతి ఏటా మృతుల కుటుంబాలకు సాయం అందిస్తున్నారు. గత రెండేళ్ళ నుంచి బియ్యం పంపిణీ చేస్తున్నారు. తిరుపతయ్య, అనుగొండ శ్రీను కుటుంబ సభ్యులు గత రెండేళ్ళ నుంచి ఆశ్రమంలో వృద్ధులతో పాటు శానిటైజర్ మృతుల కుటుంబాలకు అన్నదానం చేస్తున్నారు. సోమవారం ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. డైరెక్టర్ శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు బొరిగొర్ల చిన్న గోవిందు, వీఆర్ఓ ఆంజనేయులు, పోలయ్య, శ్రీ కన్యకా వనిత క్లబ్ అధ్యక్షులు పువ్వాడ సుజాత, సెక్రటరీ దావూరి కుసుమ కుమారి, ట్రెజరర్ ఊటుకూరి జాగృతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

రాచర్ల: మొహర్రం పండుగ చివరి రోజున గ్రామానికి చెందిన మన్నెకుంట్ల రంగనాయకులు అనే యువకుడు పీర్లను ఎత్తుకున్నాడని అదే గ్రామానికి చెందిన మండ్లా వెంకటరాములు, మండ్లా వెంకటేశ్వర్లు అనే ఇద్దరు వ్యక్తులు అతన్ని కులం పేరుతో దూషించి దాడి చేశాడు. రంగనాయకులు ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.కృష్ణపావని తెలిపారు.

దేవుని మాన్యం భూమి పరిశీలన

మార్కాపురం: మండలంలోని నాగులవరం ఆంజనేయస్వామి మాన్యం భూములను సోమవారం తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఈఓ చెన్నకేశవరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. దేవుని మాన్యం ఆక్రమణలకు గురికాలేదని స్పష్టం చేశారు. పెద్ద నాగులవరం గ్రామ ఆంజనేయస్వామి ఆలయ భూమిని ఒక టీడీపీ నేత కబ్జా చేశారన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టారు. కాగా, దేవునిమాన్యం భూమిని సర్వే చేయాలని నాగులవరం గ్రామస్తులు వీరబాబు, ఆదినారాయణ, వెంకటేశ్వరరావు, రమణయ్య తదితరులు సోమవారం తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి అర్జీ అందజేశారు.

15 మందికి శస్త్ర చికిత్స

కొనకనమిట్ల: స్థానిక పీహెచ్‌సీలో సోమవారం 15 మంది మహిళలకు శస్త్ర చికిత్సలు చేసినట్లు వైద్యాధికారి ఎస్‌పీ బాలయ్య తెలిపారు. సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి రోగులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల పరిశీలన

దొనకొండ: మండలంలోని చందవరం రెవెన్యూలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజీలను తహసీల్దార్ యం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ సోమవారం పరిశీలించారు. చందవరం 1, చందవరం 2 సమ్మర్ స్టోరేజీలకు మోటారు ద్వారా పంపింగ్ 30 శాతం మాత్రమే పూర్తయినట్లు గుర్తించారు. సాగర్ కాలవ ఎగువ భాగాన నిలిపి వేయటంతో నాలుగు రోజులు మాత్రమే సరఫరా జరుగుతోందని, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది ఇంకా వీలైనంత స్టోరేజీలను నింపాలని, వెంటనే నీటిని పంపింగ్ చేసి గ్రామాలకు సరఫరా చేయాలని అధికారులు ఆదేశించారు. వారి వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామాంజనేయులు, సిబ్బంది వెంకటరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని 31వ వార్డు రాజ్యలక్ష్మి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ముత్తారెడ్డి వెంకటరెడ్డి, సిరాజ్, కొత్త కృష్ణ, షేక్షావలి, నాసర్‌వలి, అధికారులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ బాలమురళీకృష్ణ

పట్టణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రాధాన్యతా క్రమంలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం అమరజీవి పొట్టిశ్రీరాములు కౌన్సిల్ హాల్లో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్యం, నీటి సరఫరా తదితర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. భగత్‌సింగ్ కాలనీలో చెత్తబుట్టలు లేక పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని కౌన్సిలర్ హర్షిత చైర్మన్ దృష్టికి తెచ్చారు. నాగులవరం రోడ్డులో హిందూ శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించాలని కౌన్సిలర్ శ్రీనివాసులు కోరారు. పుల్లారాంసింగ్ వీధిలో డ్రైనేజీ నిర్మించాలని కౌన్సిలర భాను కోరారు. ఆయా సమస్యలపై సభ్యుల ప్రశ్నలకు చైర్మన్ సమాధానమిచ్చారు. సమావేశంలో మున్సిపల్ డీఈ సుబానీ, మేనేజర్ శ్రీనివాసన్, అధికారులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

యర్రగొండపాలెం: మండలంలోని కొలుకుల మండల పరిషత్ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లునాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు రామిరెడ్డి, ప్రభాకర్, మధు పాఠశాలను అత్యున్నత స్థాయిలో అభివృద్ధి పరిచారన్నారు. పాఠశాల ఆవరణలో స్టేజీ, సరస్వతి విగ్రహం ఏర్పాటు చేయడం, కిచెన్ గార్డెన్, పేయింటింగ్, మొక్కల పెంపకంలాంటి వాటిపై విద్యార్థులు దృష్టి సారించేలా కృషి చేశారని వారన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, కాంప్లెక్స్ చైర్మన్ బాలునాయక్, బాలచంద్ర, ఇందిర, మరియబాబు పాల్గొన్నారు.